



**ఆడిటోరియం అరంగుళం కూడా ఖాళీ లేకుండా, అన్ని సీట్లు నిండిపోయాయి.**

అద్భుతంగా అలంకరించిన స్టేజిమీద ఆహుతులకై అందంగా అమర్చిన సీట్లు, వెనుక బ్యాక్ గ్రౌండ్‌గా ఆసాంతం ఆక్రమించిన మల్టీ కలర్ "వెల్‌కం" బ్యానర్‌లు మిరుమిట్లు గొలుపుతున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా పిల్లలు, పెద్దలూ అందరు కూడా డి.టి.యస్. సిస్టంలోంచి వస్తున్న పాటల్ని ఎంజాయ్ చేస్తున్నారు.

ఈ హడావిడికి కారణం..

ఆంధ్రుల అభిమాన సినీ సంభాషణల రచయిత విక్రమ్‌కు సన్మాన సభ. వరుసగా మూడు సినిమాలు హిట్ అయ్యాయి అతనివి.

అతని ఉపన్యాసం వినడంతోపాటు, ఆ రోజు కార్యక్రమాన్ని నిర్వహించబోతున్న పాపులర్ టీ.వీ.యాంకర్ నిరుపమను చూడాలన్న తపన చాలామంది ప్రేక్షకులకు.

అలవాటు ప్రకారం రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది సభ.

అసలు కన్నా, కొసరు ఎక్కువ అని, యాంకర్ అతి వేషాలు, అడ్డమైన హావభావాలు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. దిక్కుమాలిన ఇంగ్లీష్ ఛానల్స్‌లోని యాంకర్లను అనుకరిస్తూ వేసుకున్న దుస్తులు, అసలు తెలుగంటూ రానట్టు తెచ్చిపెట్టుకున్న ఉచ్చారణ, అందుకు తోడు పనికిమాలిన చిందులు. ఎలాగైతేనేం, వేదిక మీద కూర్చున్న నలుగురు విక్రమ్‌ను పోటీపడి పొగిడారు. అది కూడా అంతులేని లెవెల్లో.

అపర ఆత్రేయ అన్నారు. అది విన్న ఒకరిద్దరు పెద్దవారు మాత్రం అనుకున్నారు. "ఆత్రేయగారు చనిపోయి, బ్రతికిపోయారు" అని.

కృష్ణశాస్త్రిగారి శైలివుంధన్నారు, విక్రమ్‌లో. కాని, కృష్ణశాస్త్రిగారు గళం మూగవోయాక కూడా "గట్టర్" లెవల్ పదాలను వాడలేదని తెలియదు కాబోలు, ఆ పెద్దమనుషులకు.

విక్రమ్ లేచాడు, ఉపన్యసించడానికి. హుందాగా గొంతు సవరించి, "అందరు రచయితలలాగానే, తను మూడో క్లాసునుండి రచనలు చేశానని, ఆరో క్లాసులో ఆసువుగా పద్యాలు వల్లించానని" చెప్పుకుపోయాడు.

ఈలోపు ఆడియన్స్ నుంచి చిన్న స్లిప్ చేరింది అతని చేతికి. అది చదివి, చిరునవ్వుతో "అభిమానులు కొందరు నా రాబోయే సినిమా గురించి వివరాలు తెలపమని కోరారు. తప్పక తెలుపుతాను.

ఆ సినిమా పేరు, పెళ్ళినీకు శోభనం నాకు", అంటూ ఒక క్షణం ఆగాడు. ప్రేక్షకుల స్పందన కోసం.

ఆడిటోరియం విజిల్స్, చప్పట్లతో మారుమ్రోగింది. విక్రమ్‌కు ఎంతో సంతృప్తి కలిగింది. ఉత్సాహంగా చెప్పుకుపోయాడు.

"ఇదొక యూత్ స్టోరీ. టూకీగా చెప్పాలంటే హీరో పదోక్లాస్. బి సెక్షన్.

హీరోయిన్ ఎనిమిదో క్లాస్ సి సెక్షన్.

ఇద్దరూ ట్యూషన్‌మేట్స్. వారిది మొదట స్నేహమే అయినా, తర్వాత అనుకోని పరిస్థితులలో ప్రేమికులవుతారు. కథంతా వారి చుట్టూ తిరుగుతుంది" అంటూ ముగించాడు.

ఆగకుండా చప్పట్లు, హాలంతా.

కొత్త కాన్సెప్ట్ అని కొందరు, క్రియేటివ్ స్టోరీ అని ఇంకొందరు ఇలా సాగుతున్న కామెంట్స్.

మొత్తం మీద సభ ముగిసింది.

తర్వాత అంకం, ప్రెస్‌మీట్.

ఆసక్తిగా అడిగాడో విలేకరి "విక్రమ్‌గారూ, మీ డైలాగ్స్‌లో కొత్త పదాల వాడుక ఎక్కువగా వుండటానికి కారణం చెప్తారా?"

విక్రమ్ గొంతు సవరించుకున్నాడు.

"చూడండి, అందరు సంభాషణ రచయితల్లా, రొటీన్ డైలాగ్స్ వ్రాయడం నాకు నచ్చదు.

ఉదాహరణకు, ఈ కొత్త సినిమా టైటిల్

నేను పెట్టాను. అటువంటి ట్రెండ్ సెట్టింగ్ రైటర్‌ను నేను.

మా ప్రొడ్యూసర్ స్కై హై స్టోరీ అడిగారు. రెమ్యూనరేషన్ కూడా అదే స్థాయిలో ఇస్తామన్నారు. అందుకే రెండు నెలలపాటు శ్రమించి, ఈ స్క్రిప్ట్ రాశాను.

అందరిలా నేను వ్రాస్తే, నా ఇమేజ్ దెబ్బతింటుంది.

చిరిగిపోద్ది, దొబ్బించుకోవడం, 'పిడత పగిలిపోద్ది లాంటి వినూత్న ప్రయోగాలు పరిశ్రమలో మొదటిగా చేసింది నేనే.

వాటికి ఎంత మంచి రెస్పాన్స్ వచ్చిందో మీకందరికీ తెలుసు. అందుకే నా కొత్త సినిమాలో డైలాగ్స్ మచ్చుకి మీకు రెండు వినిపిస్తాను..

'నా కూతురువైన నీవు కాలేజీలో ఎలా దొబ్బించుకున్నా, నీ పెళ్ళి మాత్రం నేను చెప్పినట్టే దొబ్బించుకోవాల', హీరోయిన్ తండ్రి హీరోయిన్‌తో. పెరిగి పెద్దయ్యాక అనే మాటలివి.

'అయ్యగారూ. మీరు బలంగా రాడ్ పట్టుకుని బోరింగ్ కొడుతుంటే, ఆ ఫోర్స్‌కి బాన బద్దలయి పోవాల'. ఛోటా విలన్‌తో పాలేరు భార్య. ఆహా! ఏం డైలాగ్?!

ఇలా సాగిన ప్రెస్‌మీట్ ముగిసేసరికి, పది గంటలు దాటింది. గెస్ట్ హౌస్‌లో తనకిష్టమైన ఓల్డ్‌మాంక్ మెల్లగా గొంతు దిగుతుండగా, సగం వాలిపోతున్న కన్నులతో ఎదురుగా కూర్చున్న డిస్ట్రిబ్యూటర్‌వైపు చూశాడు "త్రీ స్టార్" పోజుతో విక్రమ్. అప్పటికే అతని బ్యాలన్స్ తప్పుతోంది.

అతని పరిస్థితి బాగా లేదని గ్రహించిన డిస్ట్రిబ్యూటర్ "గుడ్‌నైట్" చెప్పి గది బయటకు రాబోతుంటే, అప్పుడు ఎదురైంది గ్రేట్ యాంకర్ నిరుపమ.

అమెరికన్ స్టయిల్‌లో నెగ్లిజీతో. అలసటగా వాలిపోతున్న కన్నులతో, చేతిలో అతి కష్టం మీద గ్లాసును పట్టుకుని ఆమె ఎవరి గదివైపు వెళ్ళిందో చూసే సరికి, అసలు విషయం అర్థమయింది అతనికి. ఆమె అతన్ని ఏమాత్రం పట్టించుకోలేదు.

"ఇదో రంగుల ప్రపంచం. అంటే సందర్భానుసారం రంగులు మార్చాలి. అప్పుడే మన గలం" అనుకున్నాడు.

## శ్రీ అశోక్‌కుమార్ కేడియాకు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పి.హెచ్.డి.



కేడియా గ్రూప్ సి.ఇ.ఒ. శ్రీ అశోక్ కుమార్ కేడియాకు, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పి.హెచ్.డి. డిగ్రీని ది ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ కంటెంపరరీ స్టడీస్ సంస్థ ప్రదానం చేసింది.

పర్సనల్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్, సైంటిఫిక్ బిజినెస్ అప్రోచెస్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలలో శ్రీ కేడియా గారెన్నో నూతన పోకడలను తన థీసెస్‌లో పొందుపరిచారు. ముఖ్యంగా రకరకాల ఇన్నొవేటివ్, మరియు సృజనాత్మక హెచ్.ఆర్. పాలసీలు, మారుతున్న సామాజిక, వ్యాపార రంగాలలో అనుసరించదగిన పద్ధతులను గురించి వీరు వివరంగా విపులీకరించారు.

ఆరున్నరదాటినా, బద్ధకంగా వుంది డిస్ట్రిబ్యూటర్‌కి.

అతికష్టం మీద లేచి, తన గెస్ట్‌హౌస్ లాంజ్‌లో బెడ్ కాఫీ తాగుతూ, చేతిలో వున్న న్యూస్ పేపర్ని తిరగేయసాగాడు.

అతని చూపులు అప్రయత్నంగా ఆరవ పేజీలో ఆగిపోయాయి.

క్షణంపాటు అతని మెదడు పనిచేయడం మానేసింది.

అతడికి కనిపించిన షాకింగ్ న్యూస్.

ఒక ప్రఖ్యాత సినీ రచయితను, అతనితోపాటు వున్న పాపులర్ యాంకర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా ఒక స్థానిక గెస్ట్ హౌస్‌లో పడుపువృత్తిలో వుండగా అరెస్ట్ చేశారు. తన స్థాయిని, సంఘంలో తనకు వున్న పరువు ప్రతిష్టలను మరచి యుక్తవయస్సులో వున్న యాంకర్‌తో సంబంధం పెట్టుకున్న ఆ రైటర్‌ను అందరూ అసహ్యంగా మాట్లాడినట్టు వార్త.

కొంతసేపు వరకు ఆ డిస్ట్రిబ్యూటర్‌కు అర్థంకాని విషయం ఒక్కటే. మూడు హిట్ చిత్రాల ద్వారా ఆంధ్రదేశాన్ని అలరించిన ఒక రచయిత అంత చీప్‌గా ప్రవర్తించడం ఎంత ఆలోచించినా మింగుడుపడటం లేదు.

మనసు బావోలేక, తన ఆఫీస్‌కి వెళ్ళి కూర్చున్నాడు. ఈ లోపు వచ్చి చేరారు అంతకు ముందు రోజు వేదిక మీద నుంచి ఆవేశంగా ప్రఖ్యాత సినీరైటర్‌ని పిచ్చి పిచ్చిగా పొగిడిన పెద్దమనుషులు.

"ఎంత నీచుడు?! అసలు ఏ మాత్రం సిగ్గు లేకుండా ఆ పిల్లతో పొర్లడం ఏమిటి?" అన్నాడు, అంతకు ముందు అపర ఆత్రేయగా అభివర్ణించిన పెద్ద మనిషి.

అంతకు ముందు రోజున, లొట్టలేసుకుంటూ యాంకర్ అందాలను చూపులతోనే జుర్రుకున్న మరో పెద్దమనిషి, "ఎంత బరి తెగించింది అది. అన్నీ చూపించుకుంటూ గంతులేసినప్పుడే నాకు అనుమానం వచ్చింది" అన్నాడు కసిగా.

"ఇలాంటి బజారు మనుషులను ఫీల్డ్ నుంచి తరిమేయాలి" వంత కలిపాడు, మరో పెద్దమనిషి.

ఆహా! ఏమి నటన.

నంది అవార్డ్‌కి ఎక్కువ నర్గీస్‌దత్ అవార్డ్‌కు తక్కువగా వుంది ఆ పెద్ద మనుషుల నటన.

డిస్ట్రిబ్యూటర్ బుర్ర గిర్రున తిరిగింది.

వీళ్లకు వున్నది నాలుకలా, తాటిమట్టలా.

ఆడియన్స్ ముందర అంత ఆవేశంగా పొగిడింది ఆ రైటర్‌నే కదా?! మగాళ్ళకు కూడా జుగుప్స కలిగించే పద ప్రయోగాలతో అతను డైలాగ్స్ చెపుతుంటే, చప్పట్లు కొట్టింది వీళ్ళేకదా?! ఒక్కరాత్రిలో ఎంత మార్పు.

అంతకు పూర్వం ఆ రచయిత గురించి నిజంగా వీళ్ళకేమీ తెలీదా?!

సినిమా ప్రపంచంలో చీమ చిటుక్కుమన్నా అంతా తెలిసిపోతుంది. అటువంటిది ఇంత ముఖ్యమైన విషయం తెలియకపోవడం నిజంగా ఆశ్చర్యకరం.

ఒకవేళ అదే నిజమైనా, కామ్‌గా వుండాలే తప్ప అంత ఘోరంగా బయటపడకూడదు.

అవే డబుల్ స్టాండర్డ్స్ అంటే.

అంతటి డిస్టర్బ్డ్ కండిషన్‌లో కూడా, అతనికి కలిగిన ఆలోచన..

ఈ ఫీల్డులో విలువలకోసం వెదకడమంటే, గొంగట్లో అన్నం పడ్డించుకుని, వెంట్రుకలు వేరే ప్రయత్నం చేయడం. ❋